స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

యుటిఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు, ఎడి వెంకట్రాజు శుక్రవారం ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ నేతృత్వంలో రాజమహేంద్రవరం డిఇఒ కార్యాలయంలో ఈ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఇవివిఎస్ఆర్.ప్రసాద్, కె.రమేష్, ప్రకాష్, దయానిది, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రూపస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు డీలా

- కమీషన్ గిట్టుబాటు కావడం లేదని గగ్గోలు
- బాధ్యతల నుంచి తప్పుకుంటున్న వైనం
- జిల్లాలో 201 రేషన్ దుకాణాలు ఖాళీ
- ఇన్‌ఛార్జిలు, మహిళా సంఘాలకు అప్పగింత

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

చౌక డిపోల ద్వారా సరుకుల పంపిణీపై ప్రభుత్వం ఇస్తున్న కమీషన్ పెంచాలంటూ కొన్నేళ్లుగా రేషన్ డీలర్లు డిమాండ్ చేస్తున్నారు. కమీషన్ పెరగకపోగా మరిన్ని బాధ్యతలు పెరగడంతో గిట్టుబాటు కావడం లేదని గగ్గోలు పెడుతున్నారు. ఒక్కొక్కరూ డీలర్‌షిప్ వదులు కుంటున్నారు. ఇప్పటికే జిల్లాలో 201 రేషన్ షాపుల డీలర్లు ఇలా తప్పుకున్నారు. వారి స్థానంలో కొత్తవారిని భర్తీ చేయకుండా మరొక డీలర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నారు. లేదంటే స్వయం సహాయక సంఘాలతో నడుపుతున్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న చౌకడిపోలకు డీలర్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. గతంలో రోస్టర్ ప్రకారం చౌక డిపోలు కేటాయించడంతో పాటు రిజర్వేషన్లను అమలు చేశారు. ప్రస్తుతం అదేవిధంగా భర్తీ చేయాల్సి ఉండగా రాజకీయ నేతల ఆకాంక్షలు వేరేగా ఉంటున్నాయి. తమ సానుభూతిపరులకు కేటాయించాలంటూ అధికారులపై ఒత్తిడి పెంచుతున్నారు. నిబంధనలు మార్పు చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ అధికారులపై ఒత్తిడి పెంచుతున్నారు. జిల్లాలో 871 రేషన్ షాపులున్నాయి. 201 షాపులకు డీలర్లు లేరు. వాటిలో 168 షాపుల బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించారు. మరో 33 షాపుల్లో ఇన్‌ఛార్జిలను నియమించారు. రాజకీయ ఒత్తిడి నేపథ్యంలో భర్తీకి అధికారులు సాహసించడం లేదు.

కమీషన్ నేరుగా ఖాతాల్లో జమ

కేంద్ర ప్రభుత్వం నేరుగా డీలర్లకు చెల్లించాల్సిన నగదును నేరుగా ఖాతాలలో జమ చేసే విధానం ఈ నెల నుంచి అమల్లోకి రానుంది. ఎన్ఎఫ్‌సిఎ కార్డులకు పంపిణీ చేస్తున్న బియ్యానికి కమీషన్ అందజేయనుంది. ఈ నిమిత్తం గత నెలలోనే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేశాం. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు చేపడుతున్నాము.

- పార్వతి, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి

కమీషన్‌కోసం ఎదురుచూపు

ఇటీవల ప్రభుత్వం కమీషన్‌ల మంజూరులో కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. జిల్లాలో 7.21రేషన్ కార్డులున్నాయి. వాటిలో 1.58 కార్డులకు కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా 2,762 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని లబ్ధిదారులకు ఉచితంగా అందజేస్తోంది. రాష్ట్ర ప్రభు త్వానికి చెందిన 5.63 లక్షల కార్డులకు ప్రతినెలా 5,580 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. కిలో బియ్యానికి రేషన్ డీలర్లకు రూపాయి వంతున కమీషన్ చెల్లిస్తున్నారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా కమీషన్ జమ చేసేలా నిర్ణయం తీసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే కమీషన్‌ను రేషన్ డీలర్లు పంచదార కొనుగోలు చేయడానికి మళ్లిస్తున్నారు. రేషన్ పంపిణీలో లబ్ధిదారులకు పంచదార కూడా పంపిణీచేసి ఆ సొమ్ము ను కమీషన్ రూపంలో సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యానికి నేరుగా డీలర్ల ఖాతాలో జమ చేస్తా మని ప్రకటించినా గడచిన మూడు నెలల నుంచి పెండింగ్ లో పెట్టింది. మొత్తంపైన జిల్లాలోని రేషన్ డీలర్లకు కేంద్రం నుంచి బకాయిలు రావాల్సి ఉంది. ఆ సొమ్ముల కోసం డీలర్లు ఎదురుచూస్తున్నారు.

పెరిగిన ఖర్చులు

ప్రస్తుతం డీలర్‌కు కమీషన్ గిట్టుబాటు కావడం లేదు. వద్ధులకు ప్రతినెలా ఇంటింటికి వెళ్లి బియ్యం చేరవేయడానికి రవాణా ఛార్జీలు ఇవ్వాలంటూ డీలర్లు ప్రతిపాదిస్తున్నారు. మరోవైపు పట్టణాలు, పల్లెల్లో రేషన్ షాపుల అద్దెలు పెరిగిపోయాయి. వైసీపీ ప్రభుత్వంలో బియ్యం సంచులను కూడా వెనక్కు తీసుకున్నారు. సొమ్ములను జమ చేస్తామని డీలర్లకు భరోసా ఇచ్చినా మొండిచేయి చూపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత బియ్యం సంచులను డీలర్లకే విడచి పెడుతోంది. వాటి విక్రయాల ద్వారా అదనంగా రూ.2వేలు కలిసి వస్తోంది. కార్డుల సంఖ్యను బట్టి నెలకు కమీషన్ రూపంలో రూ.10వేల నుంచి రూ.15వేల వరకు లభిస్తోంది. అద్దె, ఇతర ఖర్చులు పోతే పెద్దగా మిగిలేదేమీ లేదంటూ డీలర్లు పెదవి విరుస్తున్నారు. కమీషన్ పెంచాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. ఇప్పటిదాకా అనుకూలమైన నిర్ణయం రాలేదు. ఫలితంగా పాత వారు ఒక్కొక్కరుగా వైదొలగుతున్నా రు. వారి స్థానంలో తమ వారికే రేషన్ షాపు కేటాయించేలా రాజకీయ ఒత్తిడి రావడంతో అధికార యంత్రాం గం ప్రత్యామ్నాయ పద్ధతుల్లో రేషన్ పంపిణీ చేస్తోంది.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలి

అధికారులకు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాప్తి చెందకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్ గురువారం అమరావతి నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆరోగ్యం, సంక్షేమం, ప్రజా సేవలకు సంబంధించిన పలు అంశాలను సమీక్షించారు. బొమ్మూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే నాలుగు స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయన్నారు. మరిన్ని కేసులు రాకుండా ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అనుమానిత కేసులపై వెంటనే ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని, జిల్లాలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు.గ్రామాలు, పట్టణాల్లో చెత్త కుప్పలు, పొదలు, నిల్వ నీరు తొలగించేందుకు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. హౌస్-టు-హౌస్ హెల్త్ సర్వే నిర్వహించి ప్రజలకు జాగ్రత్తలు సూచించాలన్నారు. అవసరమైతే ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు, టెస్ట్ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రజల సంతృప్తి స్థాయి మంచి స్థితిలో ఉన్నప్పటికీ, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. సమయపాలన, పారదర్శకత, ప్రజల సమస్యలపై వేగవంతమైన స్పందనపై శాఖలు మరింత దృష్టి పెట్టాలని సూచించారు. ధాన్యం సేకరణలో జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ధరల విషయంలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిశీలించి, అనుమానాస్పదంగా వ్యవహరించిన మిల్లర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. స్వర్ణాంధ్ర 2047 - కెపిఐ లక్ష్యాలు తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జెసి వై.మేఘస్వరూప్, డిఆర్ఒ టి.సీతారామమూర్తి, డిఆర్‌డిఎ పీడీ వివిఎస్ఎస్ఎన్.మూర్తి, సిపిఒ జెడి ఎల్.అప్పలకొండ, డిడిఒ పి.వీణాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, డిఎంహెచ్ఒ కె.వెంకటేశ్వరరావు, జిల్లా పశు సంవర్ధక అధికారి ఎ.శ్రీనివాస్‌రావు, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌విఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జీతాలు విడుదల చేయాలని ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

జీతాలు విడుదల చేయాలంటూ మున్సిపల్ కార్మికులు గురువారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు టి.మధు మాట్లాడారు. రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగంలో ఆప్కాస్ కార్మికులకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వలేదన్నారు. దీంతో కార్మికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమ్మె కాలంలో ప్రతి పండక్కి బోనస్ ఇస్తామని చెప్పారని, రెండేళ్లయినా నేటికీ రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

ప్రజాశక్తి-గోకవరం

మండలంలో 11కెవి మల్లవరం లోకల్ ఫీడర్ పరిధిలో ఆర్‌డిఎస్ఎస్ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని ఇఇ జెపిబి.నటరాజన్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు గోకవరం మండలంలోని కొత్తపల్లి, కామరాజుపేట, సూదికొండ, గంగంపాలెం, ఠాకూరుపాలెం, జగన్నాధపురం, మల్లవరం, భూపతిపాలెం,శివ రామ పట్నం, ఉమ్మెత్త గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని తెలిపారు.

ఈగల్ టీమ్‌తో తగ్గిన నేరాలు : ఎస్‌పి

ప్రజాశక్తి-గోకవరం

ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఈగల్ టీం పనితీరుతో నేరాలు గణనీయంగా తగ్గాయని ఎస్‌పి డి.నరసింహకిషోర్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గోకవరం పోలీస్ స్టేషన్‌ను ఆయన గురువారం సందర్శించి మాట్లాడారు. గతేడాది కంటే ఈ ఏడాది క్రైమ్ రేటు తగ్గిందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం వల్ల క్లిష్టమైన కేసులను సైతం చేధిస్తున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను వేగంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతల పరిస్థితి పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేయాలన్నారు. గోకవరం, కోరుకొండలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్ఐ పవన్‌కుమార్‌ను ఆదేశించారు. రాత్రి వేళల్లో డ్రోన్‌ల ద్వారా నేరాలను అరికడుతున్నామన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీకాంత్, సిఐ సత్యనారాయణమూర్తి, ఎస్ఐ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయించాలని ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినిహాయించాలంటూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పి.జయకర్, ఎ.షరీఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడారు. ఇప్పటికే దశాబ్దాల తరబడి సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ పరీక్ష రాయాలనడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2010కి ముందు ఎంపికైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించేలా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. పార్లమెంటు ద్వారా విద్యా హక్కు చట్టంలో సవరణ తెచ్చేందుకు ప్రభుత్వ కృషి చేయాలన్నారు. ఈ మేరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రితో పాటూ, ఎంపీలు, రాజ్యసభ సభ్యులకు యుటిఎఫ్‌గా విన్నవించామన్నారు. డిసెంబర్ 18న జిల్లా కేంద్రాల్లో, జనవరి 29న జాతీయ స్థాయిలో ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో ఢిల్లీలో కూడా నిరసన కార్యక్రమం చేపడుతున్నామని అరుణ కుమారి తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ పదో తరగతి యాక్షన్ ప్లాన్ అంటూ సెలవు దినాల్లోనూ ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఇది పిల్లల మానసిక పరిస్థితికి కూడా చాలా ఇబ్బందికరమన్నారు. అధికారులు వెంటనే పదో తరగతి యాక్షన్ ప్లాన్‌లో సెలవు దినాలను మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఇవిఎస్ఆర్.ప్రసాద్, ఇ.శ్రీమణి, కె.రమేష్‌బాబు, చిలుకూరి శ్రీనివాసరావు, ప్రకాష్‌రావు, ఎం.శ్రీనివాస్, నాగభూషణం, పలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

నూరు రోజుల ప్రణాళికను అమలు చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ఈ విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థుల విషయంలో ముందుగానే ప్రణాళిక అమలు చేయడం ప్రారంభించామని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు అన్నారు. స్థానిక ఆనం కళా కేంద్రంలో రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముందస్తు ప్రణాళికతో చేసిన ఏ పనైనా విజయవంతం అవుతుందన్నారు. పది విద్యార్థులకు నూరు రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను నిబద్ధత తో అమలు చేయాలన్నారు. ఈ ప్లాన్ అమలు తీరు పరిశీలనకు ప్రత్యేకంగా పర్యవేక్షణాధికారులను నియమించామన్నారు. హెచ్ఎంలు అందరూ ప్రణాళిక ప్రకారం కార్యక్రమం కచ్చితంగా అమలయ్యేలా చూడాలన్నారు. విద్యార్థికి నిర్వహించిన పరీక్షా పత్రాలను భద్రపరచాలన్నారు. డైలీ టెస్ట్‌ల జవాబు పత్రాలను జాగ్రత్తగా దిద్దాలన్నారు. ప్రాథమిక స్థాయిలో 75 రోజుల ప్రణాళిక అమలు చేసి.. విద్యార్థులు అందరికీ చదవడం, రాయడం విధిగా రావాలన్నారు. అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్ మాట్లాడుతూ పది విద్యార్థుల విషయంలో ఉపాధ్యాయులు అందరూ కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎంఇఒ-2 రమారజని తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ వాసుదేవరావు



విద్యార్థులతో కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్, ప్రిన్సిపల్ గురయ్య, టీచర్లు

చిత్రలేఖనంలో శ్రీ సత్యసాయి విద్యార్థుల ప్రతిభ

జాతీయ స్థాయి పోటీల్లో 39 బంగారు పతకాలు కైవశం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఫ్రాగ్రాన్స్ ఆఫ్ ఆర్ట్ బడ్స్ యంగ్ ఇన్వాయిస్ ఇంటర్నేషనల్ ఆర్ట్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో రాజమహేంద్రవరంలోని శ్రీ సత్య సాయి గురుకులం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 39 బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు, అలానే 80 జ్యూరీ అవార్డులను అందుకున్నారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు మొత్తం 270 మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. వారిలో 119 మంది విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులను, వారికి తర్ఫీదు ఇచ్చిన ఆర్ట్ టీచర్స్ మోటూరి శ్రీనివాసరావు, డి.శివాజీ, సి.సతీష్‌లను పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్యామ్‌సుందర్, ప్రిన్సిపల్ కె.గుర్రయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

రెండో రోజు టెట్ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

రెండో రోజైన గురువారం నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు. స్థానిక లూథరగిరిలోని రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో గల ఇయాన్ డిజిటల్ జోన్ సెంటర్‌లో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. మొదటి షిఫ్ట్‌లో 955 మందికి 907 మంది హాజరయ్యారని, 48 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన రెండవ షిఫ్ట్‌లో 955 మందికి 898 మంది హాజరయ్యారని, 57 మంది గైర్హాజరయ్యారని డిఇఒ తెలిపారు.

సేవల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు ప్రథమం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జూన్ 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు నిర్వహించిన ఐవిఆర్ఎస్ ఆపరేషన్ ఎనాలసిస్ ఫీడ్ బ్యాక్‌లో తూర్పుగోదావరి జిల్లా వైద్యశాఖ రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా 87.5 శాతం సానుకూల స్పందన నమోదు చేసి అగ్రస్థానాన్ని దక్కించుకుందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ ర్యాంకింగ్ జిల్లా వైద్య ఆరోగ్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. అన్నదేవరపేట పిహెచ్‌సి ఉత్తమ ప్రదర్శన చూపిందన్నారు. మలకపల్లి పిహెచ్‌సి 91.85 శాతం సానుకూలత సాధించిందన్నారు. వైద్యుల సేవలపై నూరుశాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఉచిత ఔషధాల లభ్యత 91.67శాతం, మెడికల్ సిబ్బంది సౌహార్దత 90శాతం ప్రజలను ఆకట్టుకున్నా యన్నారు. డిఎంహెచ్ఒ సేవల్లో మరింత నిబద్ధత అవసరమని డిఎంహెచ్ఒ వెంకటేశ్వర వైద్య సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో నాణ్యతను పెంచేందుకు, క్షేత్రస్థాయి వైద్యులు, ఎఎన్ఎంలు, ఆశాలు, ఇతర సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు.

వాడపల్లిలో కేన్సర్ వైద్య శిబిరం

కొవ్వూరు : కొవ్వూరు మండలం వాడపల్లిలో బసవతారకం ఇండో-అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ది బ్రెస్ట్ కేన్సర్ కేర్ హెల్త్ క్యాంప్‌ను గురువారం నిర్వహించారు. ఈ క్యాంపును ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వైద్యులతో మాట్లాడి బ్రెస్ట్ కేన్సర్‌కు అందిస్తున్న చికిత్సా విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రిని ఎన్‌టిఆర్ ఆశయాలకు అనుగుణంగా నెలకొల్పారన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నారని ఎంఎల్ఎ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తూ ఎంతో మంది కేన్సర్ రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అత్యాధునిక పరికరాలతో శిబిరంలోనే వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టూ మెన్ కమిటీ సభ్యుడు జె.సుబ్బరాయచౌదరి, ఎంపిపి కె.నారాయుడు, కాకర్ల బ్రహ్మాజీ, సర్పంచ్ గెల్లా ప్రసాద్, సిహెచ్.సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నియోజకవర్గానికి రూ.11.78 కోట్ల మంజూరు

కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు వెల్లడి

ప్రజాశక్తి - కొవ్వూరు

నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.11.78 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరులోని టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. నియోజకవర్గం పంచాయత్ రాజ్ - రూరల్ డెవలప్‌మెంట్ వర్క్స్ ద్వారా సాస్కిద్వారా నిధులు మంజూరయ్యాయన్నారు. తాళ్ళపూడి మండలం అన్న దేవరపేట నుంచి సూరయ్యాపేట రహదారి నిర్మాణానికి రూ.1.38 లక్షలు, కొవ్వూరు మండలం మద్దూరు-చంద్రవరం రోడ్డు నుంచి వాడపల్లి కాలనీకి రూ.1.75 లక్షలు మంజూరయ్యాయన్నారు. కొవ్వూరు మండలం మద్దూరు విలేజ్ రోడ్డు రూ.1.35 లక్షలు, దేచర్ల అప్రోచ్ రోడ్డు రూ.85 లక్షలు, చాగల్లు మండలం మార్కొండపాడు నుండి ఎస్. ముప్పవరం రూ.2.65 లక్షలు, చాగల్లులో మండల పరిషత్ రోడ్డు నుంచి రైల్వే ఫీడర్ రోడ్డు రూ.1.59 లక్షలు చొప్పున మంజూరైనట్లు తెలిపారు. మొత్తం రూ.9.60 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఎస్ఎస్ఎ నిధులు రూ.2.18 కోట్లు మంజూరయ్యాయన్నారు. చాగల్లు హై స్కూల్‌లో సైన్స్ ల్యాబ్‌కు రూ.1.44 లక్షలు, చాగల్లు విద్యా వనరుల కేంద్రం కార్యాలయం మరమ్మతుకు రూ.5లక్షలు, తాళ్లపూడి విద్యా వనరుల కేంద్రం కార్యాలయం రిపేర్‌కు రూ.5 లక్షలు, కొవ్వూరు ఎంఇఒ కార్యాలయం రిపేర్‌కు రూ.5 లక్షలు, తాళ్లపూడి ఎలిమెంటరీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.9.30లక్షలు, తాడిపూడి ఎలిమెంటరీ స్కూల్ ప్రహరీకి రూ.9.75 లక్షలు, చాగల్లు హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్‌కు రూ.38 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ సమవేశంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, ఎ.రామకృష్ణ, బొండాడ సత్యనారాయణ, ఎమ్‌డి.బహదూర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నూతన చైర్మన్‌వీరవెంకటలక్ష్మణరావు, ట్రస్టు సభ్యులు

గోలింగేశ్వరస్వామి దేవస్థానం కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరీ సమేత గోలింగేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. తాడేపల్లిగూడెం దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు బిఎల్.లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. ట్రస్ట్ నూతన చైర్మన్ బచ్చు వీరవెంకటలక్ష్మణరావు, ట్రస్ట్ సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి నామా సూర్య ప్రకాశరావు, జనసేన పార్టీ అధ్యక్షులు రంగా రమేష్, టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, డాక్టర్ తోపరాల కళ్యాణ్‌చక్రవర్తి, గ్రంధి బాలాజీ, చెన్నావరపు రాజా, ఆకుతోట సతీష్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని గౌరుపల్లి శివారు నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గిరిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3,060 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

బాలుని మృతి కేసులో జైలు, జరిమానా

ప్రజాశక్తి-కడియం

మండలంలోని మాధవ రాయుడుపాలెం గ్రామానికి చెందిన బాలుడు మృతికి కారణమైన వారికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారని కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. 2018లో మాధవ రాయుడుపాలెం గ్రామానికి చెందిన శీలం సంతోష్‌కుమార్ అనే బాలుడు జేగురుపాడులో పెట్రోల్ దొంగతనం చేస్తున్నాడని అనుమానంతో గ్రామానికి చెందిన రాయి వెంకన్న, నల్లి శేఖర్ తీవ్రంగా కొట్టారు. అనంతరం బాలుడు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీనిపై అప్పటి సిఐ ఎం.సురేష్ కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితులకు ఏడేళ్ల జైలు, ఒక్కొక్కరికి రూ.5వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ గంధం సునీత తీర్పునిచ్చారని తెలిపారు.

ప్రాణాలు తీసిన అతివేగం

ప్రజాశక్తి - జగ్గంపేట

అతి వేగం కాస్తా ఇద్దరి ప్రాణాలు తీసింది. వేగాన్ని అదుపు చేయలేక కారు స్కూటర్‌ను ఢీకొట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకుపోయిన ఘటన గురువారం మండలంలోని రామవరం వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలేశ్వరానికి చెందిన దొండపాటి శ్రీను, అతని తాత బొల్లం నూకరాజులు స్కూటర్‌పై రామవరం వెళ్లారు. అక్కడ రోడ్డు చెంతన ఆగారు. ఈ సమయంలో విశాఖ వైపు నుంచి వస్తున్న కారు వేగంగా వచ్చి వీరిని ఢీకొని పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నూకరాజు(64) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీను గాయాలతో బయటపడ్డాడు. కారులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. వారిని రాజమండ్రి ప్రభుత్వాసు పత్రికి తరలించారు. వీరిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బి.శ్రీదేవి(35) మృతి చెందింది. ఎస్ఐ రఘునాథరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి తరలిస్తున్న ఏడుగురు అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం బురుగుపూడి వద్ద గంజాయి తరలిస్తున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరి రాజు గురువారం పోలీసు స్టేషన్ వద్ద వివరాలు వెల్లడించారు. 24.690 కేజీల గంజాయిని బైకులపై తీసుకు వెళ్తుండగా బూరుగుపూడి వద్ద పట్టుకున్నట్టు తెలిపారు. ఏడుగురిని అరెస్ట్ చేసి మూడు బైకులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎస్ఐ జి.సతీష్‌ను డిఎస్‌పి అభినందించారు. ఈ సమావేశంలో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

బైకుల చోరీ కేసులో జైలు శిక్ష

ప్రజాశక్తి-పిఠాపురం

బైకుల చోరీ కేసులో ముద్దాయిలకు పిఠాపురం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వివి అపర్ణ జైలు శిక్ష, జరిమానా విధించినట్టు సిఐ జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పిఠాపురం సర్కిల్ పోలీస్ స్టేషన్లతో పాటు వివిధ పోలీస్ స్టేషన్లలో సుమారు 48 బైకులు దొంగిలించినట్లు కేసులు నమోదు అయ్యాయన్నారు. ఈ కేసుల్లో అగ్రహారం నివాసి శొంటిని గంగాధర్, అతనికి సహకరించిన గణేశుల ఆనంద్ కుమార్, కార్తిక సత్తిబాబు, కురుమళ్ల వీరబాబును అరెస్టు చేసి 48 బైకులు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై నేరం రుజువు కావడంతో మొదటి ముద్దాయికి ఒక్కో కేసుకూ 13 నెలల చొప్పున జైలుశిక్ష, సహకరించిన మరో ముగ్గురు ముద్దాయిలకు ఒక్కో కేసుకూ ఒక్కొక్కరికీ రూ.2 వేల చొప్పున జరిమానా విధించారన్నారు.

రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక జివిఆర్ జంక్షన్ వద్ద గురువారం రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. అడ్డతీగల మండలం గొంటువానిపాలెంకు చెందిన ఒక వ్యక్తి బైకుపై జగ్గంపేట వైపుకు వెళ్తుండగా మరో బైకుపై వెళ్తున్న ఇద్దరు వెనుక నుంచి వచిచ ఢీకొట్టారు. దీంతో ఢీకొట్టిన ఇద్దరికీ గాయాలయ్యాయి. వారిని గండేపల్లి మండలం జెడ్.రాగంపేట ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తరలించారు.

ఉపాధ్యాయులతో గీతాశ్రీ

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు గీతాశ్రీ

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని గుమ్మళ్లదొడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.గీతాశ్రీ రాష్ట్ర స్థాయి కౌశల్ సైన్స్ పోటీలకు ఎంపికైంది. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఆమె ప్రథమ స్థానంలో నిలిచిందని హెచ్‌ఎం లక్ష్మీకాంత తెలిపారు. ఈనెల 27న తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా గీతాశ్రీని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, స్కూల్ కమిటీ సభ్యులు అభినందించారు.)

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి- చాగల్లు

మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులకు జిఎఫ్ఎల్ఎన్‌లో రెండు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు రామాంజనేయులు, సుభాకర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి పాఠశాలలో జిఎఫ్ఎల్ఎన్‌లో ప్రతీ విద్యార్థి వారి తరగతులు వారీగా కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏడు ఉన్నత పాఠవాల, ఒక యూపి స్కూల్, 30 ఎంపిపి స్కూళ్లకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారని ఎంఇఒ-2 శుభాకర్ తెలిపారు.

ఉపాధి పెంచేలా పాఠ్య ప్రణాళికలు

ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ విజయభాస్కర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రస్తుత పాఠ్య ప్రణాళికలు విద్యార్థి కేంద్రీకృతంగా వారికి ఉపాధఙ అవకాశాలను పెంపొందించేలా ఉండాలని ఉన్నత విద్యా మండల వైస్ చైర్మన్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ విసి ఎస్.విజయభాస్కర్ అన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్, అకడమిక్ సెల్ ఆధ్వర్యంలో 'జాతీయ విద్యావిధానం-2020, పరిశోధనా నైపుణ్యాలు, విద్యాపరమైన మార్గ దర్శకత్వంపై సామర్థ్యాభివద్ధి' కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయభాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎడ్యుకేషన్ 4.0 లక్ష్యం ఆవిష్కరణ ఆధారిత విద్య దిశగా సాగడమేనని స్పష్టం చేశారు. సంక్లిష్ట సమస్యా పరిష్కారం, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, మానవ వనరుల నిర్వహణ, ఇతరులతో సమన్వయం చేసుకోవడం, భావోద్వేగ మేధస్సు, సరైన నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం, సేవాధోరణి, చర్చలు, చురుకుదనం వంటి అంశాలను విద్యార్థులకు సూచించాలన్నారు. అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ రామచంద్ర మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. 172 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కళాశాల, న్యాక్ ఎగ్రేడ్‌ను సాధించిందని, మూడుసార్లు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో స్థానం పొందిందని తెలిపారు. ప్రత్యేకించి, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్, ఎల్ఎంఎస్ స్టూడియో, విదేశీ విద్యార్థుల నమోదు వంటి కళాశాల ప్రత్యేకతలను వివరించారు. ప్రస్తుతం కళాశాల బైనరీ విధానంలో న్యాక్ మూల్యాంకనానికి వెళ్లబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డివిఎస్ఎన్.మూర్తి, ఐక్యాక్ సమన్వయ కర్త డాక్టర్ ఎ.వి.అన్నపూర్ణ, అకడమిక్ సెల్ సమన్వయ కర్త డాక్టర్ ఎ.రాజేశ్వరి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న విజయభాస్కర్

ఆర్ట్స్ కళాశాలలో స్పార్క్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆర్ట్స్ కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్, బొమ్మూరు రతన్ టాటా అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో స్పార్క్(స్పెషలైజ్ ప్రోగ్రామ్ ఫర్ అడ్వాన్స్‌డ్ అండ్ రియల్-టైమ్ నాలెడ్జ్) కార్యక్రమం గురువారం జరిగింది. యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, అనుభవజ్ఞులైన పారిశ్రామికవేత్తలు, అధ్యాపకులు, పలువురు ప్రముఖులతో సహా 400 మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ రామచంద్ర మాట్లాడుతూ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ హబ్ గురించి వివరించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక విలువల్ని పెంపొందిస్తాయన్నారు. కళాశాల విద్యార్థులు చేపట్టిన అనేక వ్యవస్థాపక కార్యక్రమాల గురించి ఆయన గర్వంగా మాట్లాడారు. ముఖ్యఅతిథిగా జెసి మేఘస్వరూప్ హాజరై మాట్లాడారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ఇన్వెస్టర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్‌టిఐహెచ్ నోడల్ ఆఫీసర్ టివి.సూర్యప్రకాష్, ఎంఎస్‌ఎంఇలు, వాటి ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, సబ్సిడీలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సమన్వయ కర్త డాక్టర్ ఎన్. బేబీనిర్మల, సభ్యులు డాక్టర్ కె.నవీన్ కుమార్, బి.వెంకటరావు, డాక్టర్ ఎ.వి.అన్నపూర్ణ, ఐక్యాక్ కో-ఆర్డినేటర్ బి.దుర్గాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

స్పార్క్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రామచంద్ర

రాజానగరం పంచాయతీని విడదీయొద్దు

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం పంచాయతీని రెండుగా విడదీయొద్దంటూ పంచాయతీ పాలకమండలిలో మెజార్టీ సభ్యులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గురువారం జరిగిన ప్రత్యేక సమావేశంలో పాలక మండలి సభ్యులు ప్రగడ చక్రధరావు, ఉప్పలపాటి అనంతలక్ష్మి, మట్ట సత్యవతి, అంకం సాయిబాబా, యక్కల వెంకటనాగేశ్వరావు, ప్రగడ అరుణ, కొల్లి వీర్రాజు, కొల్లి విజయలక్ష్మి, జి. మంగారత్నం, రాపాక తులసి విభజన వద్దంటూ గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజానగరం పంచాయతీలో సూర్యారావుపేట భాగమై ఉందన్నారు. యాభై ఏళ్లుగా కలిసి ఉన్నాయన్నారు. విద్య, వైద్యం, మంచినీళ్లు, రహదారులు తదితర మౌలిక సదుపాయాల వసతులు సమానంగా ఉన్నాయన్నారు. గ్రామాన్ని రెండుగా విభజిస్తే ప్రజలకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. రాజానగరం పంచాయతీ నుంచి సూర్యారావుపేటను విడగొట్టరాదన్నారు.

లాభదాయక పంటలు పండించాలి

ప్రజాశక్తి - రాజానగరం

పామాయిల్, కోకో, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ వంటి అధిక లాభాలు వచ్చే పంటలను పండించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు అన్నారు. రాజానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం హాల్లో 'వ్యవసాయం అనుబంధంగా పంట సరళి - సాగు ప్రణాళిక విధానం'పై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి నేతల మల్లికార్జునరావు పాల్గొని మాట్లాడారు. రైతు సేవా కేంద్రంలో పని చేస్తున్న వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ఆ గ్రామంలో ప్రస్తుతం పండిస్తున్న పంట వివరాలు తెలుసుకున్నారు. ప్రత్యామ్నాయంగా అధిక లాభం వచ్చే పంటల గురించి వివరించారు. వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను పండించే విధంగా, బోర్‌వెల్ సదుపాయం ఉన్నచోట రైతులతో పంట మార్పిడి చేసుకునే విధంగా వివిఎ, విహెచ్‌ఎలు సూచించాలన్నారు. ఈ సమావేశంలో ఎఒ ఎ.కళ్యాణ్, మండల ఉద్యాన శాఖ అధికారి ఎ.నాగదేవిశ్రీ, ఎఇఒ ఎం.నాగేశ్వరరావు, పామాయిల్ కంపెనీ ప్రతినిధులు బదిరెడ్డి సత్యనారాయణ, రైతులు ప్రగడ రాంబాబు, పి.ప్రసాద్, దొడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాధవరావు

గౌరవ వేతనం చెల్లించాలని వినతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

తమకు గౌరవ వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి, జడ్‌పిటిసి సభ్యులు గురువారం జెసి మేఘ స్వరూప్‌నకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల జీతాలు చెల్లించేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జెసికి వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, సర్పంచ్‌ల సంఘం నాయకులు కొమ్మిరెడ్డి పరశురామారావు, వేగేశ్వరపురం ఎంపిటిసి లక్ష్మణరావు, గజ్జరం ఎంపిటిసి గుంటి చిన్నబ్బాయి ఉన్నారు.

వినతిపత్రం అందిస్తున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి సభ్యులు

విజయం సాధించినసంఘమిత్ర విద్యార్థులు

లీడ్ నేషనల్ ఛాంపియన్ షిప్‌నకు సంఘమిత్ర విద్యార్థులు

ప్రజాశక్తి-నల్లజర్ల

శ్రీ సంఘమిత్ర విద్యాలయానికి చెందిన 21 మంది విద్యార్థులు లీడ్ నేషనల్ ఛాంపియన్షిప్ 2025, రీజనల్ రౌండ్‌కు ఎంపికయ్యారని స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులు కఠోర శ్రమ, తమ విద్యాసంస్థ అందిస్తున్న ప్రోత్సాహకరమైన శిక్షణ ఫలితంగా ఈ విజయం సాధించారని తెలిపారు. రీజనల్ రౌండ్ శుక్రవారం ఉదయం 9 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్కూల్ మేనేజ్‌మెంట్, ప్రిన్సిపల్ కెల్లా వంశీకృష్ణ, అకాడమిక్ ప్రిన్సిపల్ అంబటి సంఘమిత్ర, అకాడమిక్ డైరెక్టర్ నెక్కంటి వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

చాగల్లు జడ్‌పిహెచ్‌ఎస్‌కు రూ.1.44 కోట్లు మంజూరు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పిఎంఎస్‌హెచ్‌ఆర్ఐ రూ.1.44 కోట్ల నిధులు మంజూరాయాయని హెచ్‌ఎం వాసవి తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా 6 ల్యాబులు, సోలార్ ప్యానల్, ఆట స్థలం అభివృద్ధికి ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని హెచ్‌ఎం తెలిపారు.

తుని పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం. 388/2017/ఇ1 — తేది.11-12-2025

"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

తుని పురపాలక సంఘము నందు సాధారణ నిధులతో 2 పనులు మరియు హెచ్.ఎమ్. & ఎఫ్.డబ్ల్యు. (యూ.పి.హెచ్.సి) నిధుల నుండి 1 పని చేపట్టి పూర్తి చేయుటకు "ఇ" ప్రొక్యూర్మెంటు ప్లాటుఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది. 12-12-2025 ఉదయం గం॥ 11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా:

తుని మున్సిపాలిటీ, ఫోన్ నెం. 9849905806, 9849919375, 0885-4-253506,
email : tunimunicipality@gmail.com

సం/- ఎ.వెంకటరావు, కమిషనరు, తుని పురపాలక సంఘం

శానిటేషన్ ప్రజాస్పందన సర్వే ఫలితాలు విడుదల

ప్రజాశక్తి -చాగల్లు

మండలంలోని పంచాయతీల్లో శానిటేషన్ నిర్వహణపై చేసిన సర్వే ఫలితాలను గురువారం వెల్లడించారు. ఇంటి నుంచి చెత్త సేకరణ చేస్తున్నారా? అనే మొదటి ప్రశ్నకు 78.67 శాతం మంది, వారానికి కనీసం రెండుసార్లైనా ఇంటి నుంచి చెత్త సేకరణ చేస్తున్నారా? అనే ప్రశ్నకు 68.02 శాతం మంది ప్రజలు అనుకూలంగా సమాధానం ఇచ్చారు. మండలంలో శానిటేషన్‌పై 73.35 శాతం మంది అనుకూలంగా ఓటు వేశారు. మండలంలో నేలటూరు పంచాయతీ 82.6 శాతంతో మొదటి, ఊనగట్ల పంచాయతీ 80.7 శాతంతో ద్వితీయ స్థానంలో నిలిచాయి. రానున్న కాలంలో మెరుగైన సేవలను అందించిన ర్యాంకులు మెరుగుపర్చు కోవాలన్నారు. ఆయా పంచాయతీల కార్యదర్శులు, క్లాప్ మిత్రలు, సర్పంచులను ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.శ్రావణ్‌కుమార్ అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని పెరవలి సబ్ స్టేషన్ 33/11 కెవి పరిధిలో తీపర్రు 11 కెవి ఫీడర్ల ఆర్‌డిఎస్‌ఎస్ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని ఇఇ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. తీపర్రు, వెంకటరాయపురం, సీతారాంపురం, కాకరపర్రు, అజ్జరం గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా ఉండదన్నారు. వ్యవసాయ విద్యుత్ ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందన్నారు.

ఘనంగా భారతీయ భాషా ఉత్సవం

ప్రజాశక్తి - బిక్కవోలు

పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతీయ బాషా ఉత్సవం-2025ను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం వీరభద్రరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుబ్రహ్మణ్యం భారతి జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతి కవి జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నిడదవోలు

భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై ఈ నెల 15న నిర్వహించే 'చలో కలెక్టరేట్' పోస్టర్‌ను గురువారం ఐఎఫ్‌టియు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గెడ్డం రవీంద్ర బాబు, ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లిడి రామిరెడ్డి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచారన్నారు. 16 నెలలైనా హామీ నెరవేర్చకుండా తాత్సారం చేయడం ద్వారా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులకు గురయ్యారన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్

'యువత మేలుకో' పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల బారిన పడకుండా 'యువత మేలుకో' అనే నినాదంతో పోస్టర్లను ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కిరణ్‌నాయక్, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.యుగంధర్ వీటిని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా నిర్మూలనకై తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మత్తు పదార్థాల నిర్మూలించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాస్, పి.త్రిమూర్తులు, నాయకులు ఆర్.భరత్ బి.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పడిపోయినది

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన చుక్క హర్షవర్ధన్ తండ్రి వెంకటరమణ అను నేను 10-11-2025 వ తేదీన నా పాస్‌పోర్ట్ నెం C 9996066 ను తీసుకుని జిరాక్స్ నిమిత్తం లింగంపర్తి గ్రామం నుండి ఏలేశ్వరం వచ్చేసరికి నా పాస్ పోర్ట్ ఒరిజినల్ గల కవరు ఎక్కడో పడిపోయినది. నా పాస్ పోర్టు కొరకు చుట్టుపక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు ఇవ్వగలరు.

చుక్క హర్షవర్ధన్
తండ్రి వెంకటరమణ
లింగంపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం
కాకినాడ జిల్లా. సెల్:7396359444.

ప్రకటన

మా క్లయింటు డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం స్టివిల్ పేట నివాసి శ్రీ నందిక శ్యామసన్ గారి భార్య నాగమణి గారు మాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింటుకు వారి తల్లి గారైన శ్రీమతి వేమగిరి(పిల్లి)మార్తమ్మ భర్త సూరయ్య గారు ఆమె స్వాదీన హక్కు భుక్తంలో వున ఆలమూరు గ్రామంలో డోర్‌నెం.2-13 ప్రక్కన గల ఖాళీ నివాసస్థలం పొడవు 41"3, వెడల్పు 18" మొత్తం 83.32 చ.గ నివాస స్థలం ఆమె ఏకైక కుమార్తె అయిన మా క్లయింటుకు 27-10-2014న వీలునామా ద్వారా దాఖలు పర్చియున్నారు. సదరు స్థలం మాక్లయింటు హక్కుభుక్తంలో వున్నది. దానిపై ఎవరికి ఏవిధమైన హక్కులేదు అని యీ పత్రికా ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

S.S.Subrahmanyam
N.Kalyani
Advocates, Ramachandrapuram

In the Court of the VI Additional District Judge at Kakinada
D.O.P.No. 135/2023

Between:-
Vasupalli (Seeram)Mary ...Petitioner
And
Seeram Lachanna ...Respondent

To. **Seeram Lachanna** S/o.Peda Simhadri @ SolemanRaju, R/o.D.No. 16-06-32, Thiridi vari veedhi, Dummula peta,Kakinada, Kakinada District.

పై నంబరు కేసులో పిటిషనరు తన భర్త అయిన మీపై విడాకులు కోరుతు పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు కేసులో శ్రీ కోర్టువారు ఎన్ని నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.08-01-2026సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.Sanku Singh
Advocate, Kakinada
Cell.9848164808

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా కోర్టు మరియు ఫ్యామిలీ కోర్టు రాజమహేంద్రవరం,తూ॥గో॥జిల్లా
I.A.No.84/2025, I.A.No.85/2025 in O.S.No.101/2018

Between:-
Nekkanti Subbarao ...Petitioner
And
Bhavana Dhanya Lakshmi and Othersm ...Respondents

To.
R8. గుంటూరు ప్రవీన్ రాజు తండ్రి వరహాలరాజు డోర్‌నెం.1-105, ఈతకోట, రావులపాలెం మండలం, అంబేద్కర్ కోనసీమ జిల్లా.

(వాది తరపున దాఖలు చేసిన కోర్టు నోటీసు)

పై గ్రంధంలలో మీకు కోర్టు ద్వారా పంపించిన నోటీసులు అందుకొనక కాలయాపన చేయుచున్నందువల్ల శ్రీ కోర్టువారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ చేసియున్నారు. మీరు విచారణకు **ది.17-12-2025** తారీఖున ఉదయం **10.30** గంటలకు స్వయంగా గాని వకీలు ద్వారాగాని హాజరు అయ్యి మీ అభ్యంతరాలు శ్రీ కోర్టువారికి తెలియజేయనిచో పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్పుచెప్పుదురు.

J.V.Subbarao
Advocate, Rajahmhendravaram
Cell.9603743319

పిటిషన్ నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జడ్జి(జూనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
EA.No.108/2025 in E.P.No.112/2011 in OS.No.159/1990

Between:-
స్వామి ఓంకరనందగిరి(డైడ్)మరియు మరికొందరు
...పిటిషనర్స్/D.H.R No.2
మరియుProposed Parties
మరియు
గుడివాడ కొండయ్య(డైడ్)మరియు మరికొందరు
...రెస్పాండెంట్లు/JDRs
మరియుProposed Parties

R 20. పెనుమాక వెంకట లక్ష్మి, భర్త బుజ్జి, డోర్‌నెం.3-2-16, రాగంపేట పుంత రోడ్, పెద్దాపురం.
R 21. యెర్ర దుర్గ భర్త దుర్గ, డోర్‌నెం.3-2-16, రాగంపేట పుంత రోడ్, పెద్దాపురం.

పిటిషనర్స్ పై నెంబరు అమలు గ్రంధంలో EA.No.108/2025 నెంబరున మీ పైన పిటిషన్ దాఖలు చేసినందున అందుకు మీ ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పైకోర్టు వారి ఎదుట ది.19-12-2025 తేది ఉదయం గం10.30ని॥లకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

చావలి కృష్ణారావు
పిటిషనర్స్ తరుపున అడ్వకేట్
పెద్దాపురం, సెల్.9866733570

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
M.V.O.P.No.592/2023

Between:-
Ganja Surya Devi ...Petitioner
And
Dimmila Yegllayya and Others ...Respondents

R1. Dimmila Yegllayya, S/o.Dimmila Narayadu, Hindu, Male, aged 55years, Driver of Tipper Lorry bearing No.AP 39 UM 1679. R/o.D.No.4-138, S.C.Colony, Vannepudi Village, Gollaprolu Mandal, Kakinada District,A.P. ...1st Respondent

పై నంబరు పిటిషన్‌లో1వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు.కావున **ది.23-12-2025** సం॥రం తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

సి.హెచ్.వెంకటరెడ్డి
రాజమండ్రి — అడ్వకేట్, రాజమండ్రి
11-12-2025 సెల్.9908840499

పిటిషన్ నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జడ్జి(జూనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
EA.No.109/2025 in E.P.No.112/2011 in OS.No.159/1990

Between:-
స్వామి ఓంకరనందగిరి(డైడ్)మరియు మరికొందరు
...పిటిషనర్స్/D.H.R No.2
మరియుProposed Parties
మరియు
గుడివాడ కొండయ్య(డైడ్)మరియు మరికొందరు
...రెస్పాండెంట్లు/JDRs
మరియుProposed Parties

R 20. పెనుమాక వెంకట లక్ష్మి, భర్త బుజ్జి, డోర్‌నెం.3-2-16, రాగంపేట పుంత రోడ్, పెద్దాపురం.
R 21. యెర్ర దుర్గ భర్త దుర్గ, డోర్‌నెం.3-2-16, రాగంపేట పుంత రోడ్, పెద్దాపురం.

పిటిషనర్స్ పై నెంబరు అమలు గ్రంధంలో EA.No.109/2025 నెంబరున మీ పైన పిటిషన్ దాఖలు చేసినందున అందుకు మీ ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పైకోర్టు వారి ఎదుట ది.19-12-2025 తేది ఉదయం గం10.30ని॥లకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

చావలి కృష్ణారావు
పిటిషనర్స్ తరుపున అడ్వకేట్
పెద్దాపురం, సెల్.9866733570

ప్రకటన
మహారాజశ్రీ గౌరవ నియులైన జూనియర్ సివిల్ జడ్జ్ ప్రత్తిపాడు
I.A.No.1059/2023 O.s.No.303/2023

Between:-
బొట్టా నాగేశ్వర రావు ...ప్లైంటిఫ్
మరియు
పేపకాయల శ్రీనివాసరావు ...రెస్పాండెంట్స్

ప్లైంటిఫ్ అయిన నేను అనగా బొట్టా నాగేశ్వర రావు తండ్రి సత్తిబాబు రెస్పాండెంట్ అయిన పేపకాయల శ్రీనివాసరావు తండ్రి గంగరాజు, ఏలేశ్వరం గ్రామం ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా అను వారి పై O.S. కేసు నెం.303/2023 గా గౌరవ నియులైన జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ప్రత్తిపాడు లో కేసు దాఖలు చేసి ఉన్నారు. పై నెంబర్ కేసులో కోర్టు వారి నుండి రెస్పాండెంట్‌కి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపిన తీసుకోకుండా కాలయాపన చేస్తునారు. రెస్పాండెంట్ హజరు నిమిత్తం గౌరవనీయ కోర్టు వారు కేసు వాయిదా **18-12-2025వ** తేదీన వేసిఉన్నారు. **ది.18-12-2025వ** తేదినా రెస్పాండెంట్ స్వయంగా కాని ప్లీడరు గారు ద్వారా కానీ కోర్టుకి హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలసిందిగా ఆ విదంగా హాజరు కాకుండా ఆక్షేపణలు తెలియచేయని యెడల రెస్పాండెంట్ పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్టు వారి ఆర్డర్ పై ఈ ప్రకటన ద్వారా తెలియచేయుడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డర్ పై)

N.V.V.S.S.N.L.DEVI
Advocate, Yeleswaram
Cell.9989359545

మహారాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
EP.No.26/2025 in OS.No.28/2020

Between:-
పెచ్చెట్టి ఉమామహేశ్వరి భర్త ఆనందరావు సూర్యనగర్ అమలాపురం ...పిటిషనరు/DHR
మరియు
పెచ్చెట్టి సుమలత భర్త వెంకట దుర్గాప్రసాద్, సూర్యనగర్ అమలాపురం ...రెస్పాండెంట్/JDR

వేలం ప్రకటన

దావా డిక్రిబాకీ వసూలు నిమిత్తం JDR తాలూకు పిటిషను షెడ్యూలు ఆస్తిని ది.29-12-2025 సం॥తేదిన ఉదయం గం10.30ని॥లకు పైన తెల్పిన వారి కోర్టులో వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొన దలచినవారు పిటిషనరు న్యాయవాదిగారిని గాని, కోర్టు అమీనా వారిని గాని సంప్రదించి పాట షరతులు తెలుసుకొనవలెను.

షెడ్యూలు

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా Erstwhile తూర్పుగోదావరి జిల్లా అమలాపురం సబ్‌రిజిస్ట్రేరీ ఆఫీసు అమలాపురం మున్సిపాలిటి సూర్యనగర్ ఏరియా 235 చ.గ.స్థలం R.S.No. 466/2 అందలి R.C.C.డాబా Bearing యింటినెం.5-4-58/6నకు హద్దులు.

తూర్పు : పుచుల నాగ వెంకట వర ప్రసాద్‌రావు స్థలం, **దక్షిణం** : బాలసదన్ కు చెందిన ఉమెన్ మరియు ఛైల్డ్ డవలప్‌మెంట్ డిపార్టుమెంట్ ప్రహరీగోడ, **పడమర** : 18 అడుగుల వెడల్పు బండిదారి బాలసదనుకు చెందిన ఎ.పి.స్టేట్ గవర్నమెంట్ ఛైల్డ్ డవలప్‌మెంట్ డిపార్టుమెంట్ **ఉత్తరం** : యల్లమెల్లి సత్యనారాయణ యిల్లు

యీ హద్దుల మధ్య 235 చ.గ.స్థలం అందలి R.C.C.బిల్డింగ్ యింటిమెంట్ హక్కులు, మార్గములు, నీటి మార్గములు సర్వం సహా
DHR. Value. Rs.30,00,000
అమీనా విలువ Rs.50,00.000

కుడుపూడి అశోక్
అమలాపురం — పిటిషనరు తరపు న్యాయవాది
ది.11-12-2025 — అమలాపురం